26న..రాందేవ్‌రావు వైద్యశాలలో
మెగా వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 19 : కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్రీ క్యాన్సర్ నిర్ధారణపై మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని వైద్యశాల సీఈవో ఎన్.యోబు, ఎండీ. కమలాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల యాజమాన్యం విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, అపర్ణరావు, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. వైద్యశిబిరంలో నోరు, రొమ్ము, మలద్వారం, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్‌తో పాటు పలు క్యాన్సర్‌లను నిర్ధారించేందుకు అవసరమైన మామోగ్రఫీ, ఎక్స్‌రే, ఎంఆర్ ఐసీబీపీ లిక్విడ్ బెస్డ్ సైటాలజీ, హెచ్‌పీవీడీఎన్‌ఏ టెస్టింగ్, యుఎస్‌జీ అబ్డోమెన్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్ల తెలిపారు. డాక్టర్లు ఛాయాదేవి, స్వరూప, శ్రీనివాసులు, ప్రమోదిని, మంజుల, ఎన్‌డీపీఎన్ శ్యామ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి, సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని, వివరాలకు 8886987866ను సంప్రదించాలని కోరారు.

నేడు ప్రజావాణి..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జోనల్ అధికారులు సూచించారు. మూసాపేటలోని జోన్ కార్యాలయంలో నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందన్నారు. జడ్సీ అపూర్వ్‌చౌహాన్, జోనల్ అధికారులు అందుబాటులో ఉంటారని, ఆయా సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీల్లో సమస్యలపై ఫిర్యాదులు అందిస్తే.. పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీలు వంశీకృష్ణ, గంగాధర్ తెలిపారు.

చెత్త రహిత కాలనీలుగా ..

కాప్రా : కాప్రాసర్కిల్‌లో శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీ డి.జగన్ కోరారు. ఆదివారం సాయిబాబా ఆఫీసర్స్‌కాలనీ, లేక్ వ్యూ కాలనీ, మాధవపురి, భాస్కర్‌రావునగర్ కాలనీల్లో కాప్రా సర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ మాట్లాడుతూ.. డీసీ ఆదేశాలతో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో త్రిపుల్‌ఆర్ (రెడ్యూస్, రియూజ్, రిసైకిల్)కార్యక్రమం కింద చేపడుతున్నామన్నారు. ఎస్ఎఫ్ఏలు సంజీవ, వసంత, అంజలి, డాక్టర్ రూప పాల్గొన్నారు.

గుత్తేదారుల ఉరుకులెందుకో..!

కొంపల్లి మున్సిపాలిటీ అపర్ణఫామ్‌గ్రో కాలనీ ఫేస్ – 3 శ్రీసర్కిల్ వద్ద రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా వేసిన సీసీరోడ్డు (ఫైల్)

కుత్బుల్లాపూర్, జనవరి19 : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గుత్తేదారుల చుట్టూ అధికారులు తిరుగుతూ సమస్యను పరిష్కరించేందుకు తంటాలు పడుతారు. కారణం ప్రభుత్వరంగంలో చేసిన నిర్మాణాలకు గుత్తేదారులు ఏండ్ల తరబడి తమకు రావాల్సిన బిల్లుల కోసం వేచి చూస్తారు. కానీ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గుత్తేదారులు అధికారుల నుంచి అనుమతులు రాకుండానే.. సంతకాలు చేయకుండానే పనులు రాత్రికిరాత్రే ఆర్భాటంగా చేయడం.. అనేక ప్రశ్నలకు తావునిస్తున్నది. గుత్తేదారుల అత్యుత్సాహమా.. కొందరి ప్రోద్బలమా తెలీదు.. కానీ అధికారులకు తంటాలు తెచ్చిపెడుతున్నది. ఇటీవల కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అపర్ణఫామ్‌గ్రో కాలనీ, ఫేస్ – 3 శ్రీ సర్కిల్ వద్ద 420 అడుగుల పొడుగు, 20 అడుగుల వెడల్పుతో రూ.20 లక్షలకు పైగా అనుమతులు లేకుండా సీసీరోడ్డు నిర్మాణం చేపట్టారు. కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో రూ.50 లక్షల విలువ చేసే నీటి భారీ అండర్ ట్యాంకులు మరో గుత్తేదారు ఎవరి అనుమతులు లేకుండా కూల్చివేయడం జరిగింది. ఈ ఘటనలతో ఆయా పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పూర్తిగా వ్యతిరేకించారు. నిత్యం సమస్యలతో సతమతమవుతున్న ప్రాంతాల్లో అధికారులకు, కౌన్సిల్ సమావేశాల్లో అర్జీలు పెట్టుకున్నా.. అక్కడ పరిష్కారం కానీ పనులు కొందరి స్వార్థప్రయోజనాల కోసం అత్యుత్సాహంగా పనులు చేపట్టడంపై కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చర్చనీయంశంగా మారింది. ఇదిలా

కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం

ఉండగా కౌన్సిల్ తీర్మాణం లేకుండా అంచనా విలువ, టెండర్ల ప్రక్రియ లేకుండా లక్షల విలువ చేసే బిల్లులు ఏ ప్రాతిపదికనా మంజూరు చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

పలు అంశాలపై ఫిర్యాదులు..అధికారులకు నోటీసులు

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అంశాలపై కలెక్టరేట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఉన్నతాధికారులుమున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనితీరుపై పూర్తిగా పలు దఫల్లో అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇంజినీరింగ్ సెక్షన్ విభాగంలో పనిచేసే ఈఈ, ఏఈల ప్రమేయం లేకుండా గుత్తేదారులు ఏ విధంగా పనులు చేపడుతారని వెలువడుతున్న ఫిర్యాదుల మేరకు పూర్తి వివరణ వ్యక్తం చేయాలని, విధి నిర్వహణలోనిర్లక్ష్య వైఖరిపై ఈఈ, ఏఈలకు కమిషనర్ నోటీసులు జారీ చేశారు.

వేడుకగా మల్లికార్జున కల్యాణం



జగద్గిరిగుట్ట, జనవరి 19 : ఆధ్యాత్మిక వేడుకలు జరుపడం అభినందనీమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట మఖ్ఖాం నగర్ పొలాలబస్తీలో మల్లికార్జున స్వామి సమేత కేతమ్మ, మేడాలమ్మ కల్యాణం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలు చేశారు. కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, నాయకులు సురేశ్ రెడ్డి, వేణు యాదవ్, రుద్రఅశోక్, పుప్పాల భాస్కర్, జైహింద్, పాపుల్‌గౌడ్, ఆలయ ప్రతినిధులు సుజిత్, రాజు, దినేశ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ''కీప్ సెక్యూరిటీ అలారం'' సైన్స్ ప్రాజెక్టుతో జాతీయస్థాయి పోటీలకి ఎంపికయ్యారని హెచ్ఎం శ్రీమతి శైలజ తెలిపారు. ఈ నెల 21న ఢిల్లీలో జరుగబోయే జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. లింగంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు రాగిణి, కీర్తన, దుర్గాప్రసాద్‌తో పాటు పాఠశాల గైడ్ శ్రీకాంత్ ఢిల్లీకి వెళ్లనున్నారని తెలిపారు.

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో శర్వాని కూచిపూడి నృత్యాలయం వ్యవస్థాపకులు, గురువు డాక్టర్ భార్గవిప్రేమ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యరీతులు ఆకట్టుకున్నాయి.

- కొండాపూర్

సీసీ కెమెరాలతోనే..
మెరుగైన భద్రత



సీసీ కెమెరాల ప్రారంభంలో ఎమ్మెల్యే వివేకానంద్, సీఐ నర్సింహరాజు

జగద్గిరిగుట్ట : కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మరింత భద్రత ఉంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం బాలానగర్ సీఐ నర్సింహరాజుతో కలిసి ప్రారంభించారు. పరికరాల ఏర్పాటుకు సహరించిన కాలనీ వాసులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై రాంనారాయణ, ఎర్వ శంకరయ్య, రాణి, ఓంకార్, కిరణ్, బాలకృష్ణ, సీతారాం పాల్గొన్నారు.



ఎమ్మెల్యేని కలిసిన శక్తినగర్
సంక్షేమ సంఘం సభ్యులు

మూసాపేట, జనవరి 19 : మూసాపేట డివిజన్ పరిధి శక్తినగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంక్షేమ సంఘం సభ్యులు డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చిరంజీవిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. కాలనీ సంక్షేమానికి కృషి చేయాలని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సాయి కృష్ణ, పాండురంగా రెడ్డి, అప్పారావు, శ్రీరామ్, రమేశ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం..ఉత్సాహం

విజేతలతో తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి విజయ్‌కుమార్

మాదాపూర్ : వ్యాయామం చేస్తే ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా ఉండవచ్చని తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్‌కుమార్ అన్నారు. చందానగర్‌లోని హడా కాలనీలో ఆదివారం వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో డీ క్రాస్ ఫిట్‌నెస్ స్టూడియోలో నిర్వహించిన పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు నిర్వాహకులతో కలిసి ముఖ్యఅతిథిగా విజయ్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ పోటీల అసోసియేషన్ అధ్యక్షురాలు రేఖ, కార్యదర్శి తిరుపతి, ప్రసాద్, సునీల్ రాజ్, నాగరాజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

అల్లాపూర్, జనవరి19: గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ అధ్యక్షుడు జాకోబ్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుష్ఠు వ్యాధిగ్రస్తుల రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేశ్ హాజరై పర్వత్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన 170 మంది బాధిత కుటుంబాలకు ఆదివారం నిత్యావసర సరుకులు, దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు రమేశ్, జాకోబ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహేద్ షరిఫ్, గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సభ్యులు మురళీకృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో రంగాపురం కాలనీ వాసులు

మియాపూర్, జనవరి 19 : కాలనీల అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని మియాపూర్ కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. తాగునీ రు, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక వసతులతో ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. రంగాపురం కాలనీ వాసులు కార్పొరేటర్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి పలు సమస్యలు విన్నవించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మెరుగైన తాగునీటి వసతిని పెంపొందించేలా అధికారులతో సమన్వయం చేస్తానని శ్రీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగాపురం కాలనీ అధ్యక్షుడు కేశవ్, కాలనీ వాసులు షాబుద్దీన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్‌రావు, రాంగోపాల్, సత్యనారాయణ, రెడ్డి నాయక్, అనంతరామ్‌చారి, శ్రీరాములు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

పోచారం, జనవరి 19 : పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని ఏకశిల ప్లాట్ల ఓనర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఘట్‌కేసర్ మాజీ ఎంపీపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్లాట్ ఓనర్ల అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఏకశిల వెంచర్ ప్లాట్ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని అన్నారు. మరికొందరు ఈ వెంచర్ ప్లాట్లపై కన్నేసి ఆక్రమించాలని నిర్ణయించుకున్నారని,వారి ఆట లు సాగవని, ఏకశిల వెంచర్‌లో ప్లాట్ల కొనుగోలు దారులు మొత్తం పేద కుటుంబాలకు చెందిన వారని ఎంపీపీ వాపోయారు.పేదల పక్షానపోరాటం చేసి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాణిక్యాలరావు,రవి,శ్రీనివాస చారి, సుభాష్ చం ద్రబోస్,ముత్తారెడ్డి, వెంకటేశ్ నాయక్, రమణారెడ్డి,సోమ్లానాయక్, బాల్‌రాజ్, ధర్మేందర్,గోవర్ధన్ రావు,ప్లాట్ల ఓనర్లు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

కూకట్‌పల్లి బాగ్‌అమీర్‌లో జీరో పర్మిషన్‌తో నిర్మిస్తున్న నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని బాగ్‌అమీర్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమనిర్మాణాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. బాగ్‌అమీర్ గ్రామపరిధిలోని ప్లాట్ నం.4,5లో 825 గజాల స్థలంపై కోర్టులో వివాదం కొనసాగుతున్నది. ప్లాట్ నం.4లోని 550 గజాల స్థలంలో జీహెచ్ఎంసీ అనుమతి తీసుకున్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. తాజాగా దానిపక్కన ప్లాట్ 5లో 75 గజాల్లో అనుమతులు లేకుండా(జీరో పర్మిషన్) తో నిర్మాణ పనులను కొనసాగిస్తున్నాడు. జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు అందడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి రంగంలోని దిగారు. శనివారం పోలీస్ బందోబస్తు నడుమ జీహెచ్ఎంసీ బృందాలు నిర్మాణాన్ని కూల్చివేశాయి. సర్కిల్ ఏసీపీ రమేశ్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో కూల్చివేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలపై కఠినచర్యలు ఉంటాయని, నిర్మాణదారులు నిబంధనలు పాటించాలని సూచించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో
కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 19 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.(కేజీ – రూపాయలలో..) టమాట 11, వంకాయ 28, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 33, కాలీఫ్లవర్ 30, దొండ 45, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 45, ఆలుగడ్డ 28, కీరా 28, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ (1) 15, కందగడ్డ 65, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 34, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 340, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్, జనవరి 19: కాలనీల సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను గుర్తించామని, త్వరలోనే వాటికి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. కాలనీవాసులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కాలనీ సంక్షే మ సంఘాలు భాగస్వాములుగా ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి కృషి

కాప్రా:క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి , వారి సమస్యల పరిష్కారానికికృషిచేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రాలో బవసర్ క్షత్రియ సమాజ్ హైదరాబాద్ (నార్త్)ఆధ్వర్యంలో కాప్రాలో ఏర్పా టు చేసిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్, కాప్రాసర్కిల్ అధ్యక్షులు కిశోర్, జాయింట్ సెక్రెటర్ విజయ్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా చిత్తారమ్మ జాతర



అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్ / జీడిమెట్ల, జనవరి19 : భక్తుల కొంగు బంగారం, గాజులరామారం ప్రజల ఇలవేల్పు చిత్తారమ్మ జాతర ఆదివారం వైభవోపేతంగా జరిగింది. తెల్లవారు జామునుంచే పూజలు ప్రారంభమయ్యాయి. వేలాది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఒడిబియ్యం, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తులు శివాలు, పోతరాజుల నృత్యాలతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారంది. మల్లొచ్చే ఏడాది వరకు పిల్లాజెల్లలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. జాతరలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలల్లో పరిశీలిస్తూ పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. సాయంత్రం గాజులరామారం నుంచి అమ్మవారి ఆలయం వరకు నిర్వహించిన అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు ఆద్యంతం శోభాయమానంగా కొనసాగింది. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

పూజలు చేసిన ప్రముఖులు

అమ్మవారి ఆలయంలో ఉదయం జరిగిన మూలమంత్రజపం, దేవతాహోమాలు, పూర్ణాహుతి వంటి పూజల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన వేడుకల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, శేషగిరి, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.